# జనవరి - 2014

# రాశిఫలాలు

## వృశ్చికం

**మొదటి వారం :** కొత్త కార్యక్రమాలను చేపట్టి పనులు పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు. కార్యాలయంలో ఉన్నతాధికారులు మీ ప్రతిభను గుర్తిస్తారు. నూతన కాంట్రాక్టులు లాభిస్తాయి. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వ్యాపారాలు విస్తరిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతుల సూచన. రాజకీయ, పారిశ్రామిక, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభ సూచన. ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**రెండవ వారం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. కొత్త పెట్టుబడులకు అనుకూలమైన కాలం. బంధువుల నుండి అందిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. శత్రువులను మిత్రులుగా మార్చుకుంటారు. మీ తెలివితేటలు నైపుణ్యం వెలుగులోకి వస్తాయి. ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. బాధ్యతలు నెరవేరుస్తారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు పదోన్నతుల సూచన. పారిశ్రామిక రంగాలవారికి విదేశీ పర్యటనలు దీర్ఘకాలిక బాకీలు వసూలవుతాయి. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మూడవ వారం :** పాత సమస్యలే కొత్తకోణంలో తారసపడడం, వాటిని పరిష్కరించుకోవలసి రావడం జరుగుతుంది. ఎన్ని జాగ్రత్తలు పాటించినప్పటికీ ఒక సమస్యను పరిష్కరిస్తే మరో సమస్య ఎదురవుతుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా శ్రమ అధికమవుతుంది. అయినప్పటికీ మీ శ్రమలో ఎటువంటి లోపం ఏర్పడదు. చిన్నపాటి అనారోగ్య సమస్యలు లెక్కపెట్టేవిగా ఉండవు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది. నూతన పరిచయాలు లాభించేవిగా ఉంటాయి. వాహనాలు నడిపేటప్పుడు మెలకువలు అవసరం. ఏకపక్షనిర్ణయాలు ఎంతమాత్రం ఉపకరించవు.ఋణాలు చేయవద్దు.

**నాలుగవ వారం :** ఈ వారం ముఖ్యమైన ప్రయాణాలు, ముఖ్యమైన కార్యక్రమాలను వాయిదా వేసుకోవడం మంచిది. ఎడ్డెమంటే, తెడ్డెమనే వారితో వాదించవలసి వస్తుంది. ధర్మబద్ధంగా మీకు రావలసిన ప్రయోజనాలు రాబట్టుకోవడానికి గాను పోరాడతారు. ఉన్నత విద్యా, ఉద్యోగ యత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. జీవితభాగస్వామితో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. మీ గుడ్‌విల్‌ను నిరూపించుకోవలసి రావడం శోచనీయమవుతుంది. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఫిబ్రవరి - 2014
# రాశిఫలాలు
## వృశ్చికం

**మొదటి వారం :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగుపడుతుంది. నూతన ఒప్పందాలు చేసుకుంటారు. వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. బంధుమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది. దూరప్రాంతాల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. చర్చాగోష్టులలో పాల్గొంటారు. విద్యార్థులు నిత్యం సరస్వతీ తిలకం ధరించడం శ్రేయోదాయకం. రాజకీయాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. ఇతరులకు సలహాలను, సూచనలను అందిస్తారు.

**రెండవ వారం :** నేర్పు కలిగిన వారిగా పేరు పొందుతారు. పలురంగాల పట్ల మీకున్న అనుభవం ఉపకరి స్తుంది. ప్రచారంలో ఉన్న పుకార్లను ఎంతమాత్రం పరిగణలోనికి తీసుకోరు. వాయిదా పద్ధతులలో కొను గోళ్ళు చేయడానికి ఒప్పందాలను కుదుర్చుకుంటారు. విందు, వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రత్యర్థుల వ్యూహాలకు, ప్రతి వ్యూహాలను అమలు పరుస్తారు. మంచి మాటలతో కార్యక్రమాలను ఏవిధంగా జయప్రదం చేసుకోవచ్చునేది అనుభవ పూర్వకంగా తెలునుకుంటారు. మొండి బాకీలను రాబట్టు కోవడానికి అన్ని రకాల ప్రయత్నించాలని గట్టిగా నిర్ణయించుకుంటారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. ఆస్తి వివాదాలు, కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఊహించని విధంగా అవకాశాలు పొందుతారు. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు. ఇంటర్వ్యూ లకు హాజరవు తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. భూముల క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి. స్పెక్యులేషన్ లాభించదు. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండి.

**నాలుగవ వారం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. మీలోని సృజనాత్మకత వెలుగుచూస్తుంది. పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలము చేసుకోవటానికి కృషి చేసి కొంత పురోభివృద్ధి సాధిస్తారు. వ్యాపారాభివృద్ధి ఆశాజనకంగా ఉంటుంది. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగిన సూచన. పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కలిగి వుంటారు. చిన్నపాటి ఒడిదుడుకులేర్పడినప్పటికీ వాటిని అధిగమించగలుగుతారు. నూతన గృహంలేక వాహనం కొనుగోలు సానుకూల పడుతుంది. నిత్యం అష్టగణపతి పీఠాన్ని సిద్ధగంధంతో పూజించండి.

# మార్చి - 2014
# రాశిఫలాలు
# వృశ్చికం

**మొదటి వారం :** వీసా పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి. మీవారెవరో, మీకు అపకారం చేసే వారెవరో స్పష్టంగా తెలుస్తుంది. వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ఇన్‌స్టాల్ మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించబడుతుంది. నమ్మకాలకు తావివ్వకుండా రోటీన్ సంతకాల విషయంలో సాంప్రదాయ, వ్యక్తిగత బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. గృహావసరాల ఖర్చులు మితిమీరుతాయి. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి. ప్రకటనలు లాభిస్తాయి. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్చించండి.

**రెండవ వారం :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఇంటాబయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నిత్యం తెల్లజిల్లేడు వినాయకునివద్ద తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కోర్టు, కేసులు ఓ కొలిక్కి వస్తాయి. సంఘ సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు.లిఖిత పూర్వక ఒప్పందాలు జరుగవలసిన చోట మౌఖిక ఒప్పందాలతో సరిపెట్టుకొన వలసి వస్తుంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. బాధ్యతలు సమర్ధవంతంగా పూర్తి చేస్తారు. సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. బంధుమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన పెట్టుబడులకు తొందరపాటు కూడదు. వాహనాలు, స్థలాలు, కొనుగోలు చేస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలలో పురోభివృద్ధి మధ్యస్తంగా ఉంటుంది.. జీవిత భాగస్వామితో విభేదాలు ఏర్పడకుండా జాగ్రత్త వహించండి. అష్టమూలికా గుగ్గిలంతో ఇంటియందు ధూపం వేయండి. నిష్ణాతుల సలహాలు, సూచనలను పరిగణలోనికి తీసుకుంటారు. లబ్దిని పొందుతారు.

**నాలుగవ వారం :** కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయడానికి విఫలయత్నం చేస్తారు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యవిషయంలో మెలకువ అవసరం. చర్చాగోష్టులలో పాలొం టారు. పుస్తకపఠనం యందు ఆసక్తి కలిగి వుంటారు. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారంలో అభివృద్ధిని సాధిస్తారు. ఇంటిలో ఒకరి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించవలసి వస్తుంది. నిత్యం హనుమాన్ చాలీసా పఠించండి. రెన్యువల్స్ పట్ల అప్రమత్తత వహించండి. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తు లు, ఫైనాన్స్ రంగంలోని వారు తొందరపడకుండా నిదానంగా వ్యవహరించడం చెప్పదగినది.

# ఏప్రిల్ - 2014
# రాశిఫలాలు
# <u>వృశ్చికం</u>

**మొదటి వారం :** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఇంటాబయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆప్తుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. సన్నిహితుల సహాయసహకారాలతో ఇంటి యందు శుభకార్యం నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభం పొందుతారు. విద్యార్థినీ, విద్యార్థులు మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం మేలు. గణితంలోని లోపాలు వెలుగు చూస్తాయి. అనుకూల ఫలితాలు అధికంగా ఉండటం వలన చెప్పుకోదగిన ఇబ్బందులు ఏర్పడవు.

**రెండవ వారం :** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సంబంధ బాంధవ్యాలు మెరుగ్గా ఉంటాయి. మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. అనుకోని అవకాశాలు దగ్గరకు వస్తాయి. దూరపు బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. సమస్యల నుండి బయట పడతారు. వివాహ,ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగులకు బదిలీల సూచన. కాలానుగుణంగా పరిస్థితులను మార్చుకోగలుగుతారు. నిత్యం సంకటహర గణపతిస్తోత్రం పఠించండి. నాగసింధూరం ధరించండి. ఉపయుక్తంలేని అంశాలు వారాంతంలో కాలహరణానికి కారణం అవుతాయి.

**మూడవ వారం :** రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి. సరికొత్త నిర్ణయాలు తీసుకుంటారు. అయితే వాటి అమలు విషయంలో ఊగిసలాట చోటు చేసుకుంటుంది. ఎంతమాత్రం సానుకూల పడవు అనుకున్న పనులను సానుకూల పరచుకునే యత్నాలు చేస్తారు. పోటీ తత్వాన్ని పెంచుకుంటారు. కుటుంబ సమస్యలను నేర్పుగా చక్కదిద్దికుంటారు. మూడో మనిషి ప్రమేయానికి తావివ్వరు. ఆర్థిక పరిధులను విస్తృత పరచుకోవడానికిగాను మీరు చేసేయత్నాలు పురోగమనంలో ఉంటాయి. అహంభావ ధోరణి చోటు చేసుకుంటుంది. ఎదుటివారు చెప్పేదాన్ని ఆసాంతం విని నిర్ణయాలు తీసుకోండి.

**నాలుగవ వారం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆ పరిచయాలను మీకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తారు. ఆధ్యాత్మికవిషయాలలో మత సంబంధమైన విషయాలలో చురుకుగా పాల్గొంటారు. తప్పుకు తిరగకుండా ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొంటారు. సాధిస్తారు సహచరవర్గం కరువవుతారు. అన్ని పనులు మీరే స్వయంగా చూసుకోవలసి వస్తుంది. ఋణ యత్నాలు ఫలిస్తాయి. నూతన పదవీ ప్రాప్తి కలుగుతుంది. వాహనం నడిపేటప్పుడు లావాదేవీలు, మధ్యవర్తిత్వము, వివాదాలు మొదలయిన వాటి విషయ వ్యవహారాలలో జాగ్రత్తల పాటించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# మే - 2014

# రాశిఫలాలు

## వృశ్చికం

**మొదటి వారం :** వివాహాది శుభకార్యాలు సానుకూల పడతాయి. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం. వృధా ప్రయాణాలు,వృధా ఖర్చులు చోటు చేసుకున్నప్పటికీ అవసరాలకు తగినంత ధనాన్ని కలిగి ఉంటారు. విద్యా పరమైన అభివృద్ధి గోచరిస్తోంది.వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలను సానుకూల పరచు కోగలుగుతారు. నిద్రకు ప్రాముఖ్యతనిస్తారు. మిత్రబంధువర్గం నుండి వచ్చే చిన్నచిన్న సమస్యలను తెలివిగా సర్దుబాటు చేసుకోగలుగుతారు. ఎప్పటికప్పుడు దాటవేసే ధోరణే తప్ప ఖచ్చితమైన దీర్ఘకాలిక పరిష్కారమార్గాలను అన్వేషించరు. నిత్యం ఎరుపు రంగు వత్తులతో దీపారాధన చేయడం చెప్పదగినది.

**రెండవ వారం:**కొన్ని వ్యవహారాలలో ఊహించని విజయం సాధిస్తారు. ప్రారంభించిన నూతన కార్యక్రమాలలో మెలకువలు పాటించడం చెప్పదగినది. సోదరులతో ఏర్పడిన అభిప్రాయ భేదాలు తొలగు తాయి. ఆస్థి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పదవులు, హోదాలు లభించటానికి సమయం పడుతుంది. వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. పాత బాకీలు వసూలవుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. నిత్యం ఆరావళి కుంకుమతో లక్ష్మీదేవిని పూజించండి.

**మూడవ వారం :** పెద్దలు శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు పాటించడానికి కాలం కలిసిరాదు. విదేశాలలోని మీ సన్నిహితుల క్షేమ సమాచారం ప్రశాతతకు కారణం అవుతుంది. జీవితభాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. సంక్షేమ సంఘాల వలన లాభపడతారు. పొదుపుచేయాలనుకునే ఆలోచనలు కార్యరూపం దాల్చవు. మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటారు. వృత్తి వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వ్యాపారవిస్తరణకు నిపుణులతో చర్చించి కార్యాచరణలో కొంత అభివృద్ధిని సాధిస్తారు. చాలా కాలంగా పరిష్కారముకాని కుటుంబ సమస్యలు ఈ వారం పరిష్కారమ వుతాయి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. మీ క్రిందిస్థాయి ఉద్యోగులు మీపై కొండెములు చెప్పడం మీకు తలనొప్పిగా మారుతుంది. స్థిరాస్థి వివాదాలలో స్తబ్ధత నెలకొంటుంది. ఉత్తరప్రత్యుత్తరములకు, ప్రకటనలకు, పత్రికల వారితో సంబంధబాంధవ్యములు పెంచు కొనుటకు అనుకూలమైన కాలం. ఒకానొక శుభకార్యమును ఖరారు చేస్తారు. విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు సందర్శనలు అనుకూలిస్తాయి. మిత్రవర్గంతో మీ సంతోషాన్ని పంచు కుంటారు. నిత్యం కాలభైరవాష్టకం పఠించండి శుభప్రదం.

# జూన్ - 2014

# రాశిఫలాలు

## వృశ్చికం

**మొదటి వారం :** వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వ్యవహరిస్తారు. మంచి విమర్శకుడిగా పేరు పొందుతారు. ప్రతి విషయాన్ని స్వయంగా పర్యవేక్షించుకోవలసి వస్తుంది. విహార యాత్రలు చేస్తారు. ప్రచురణ, ముద్రణారంగంలోని వారికి అనుకూలం. సంతాన విద్యా విషయాలకై ధనాన్ని ఖర్చు చేయవలసి వస్తుంది. రాజకీయరంగంలోని వారికి కూడా ఈ వారం అనుకూలంగానే ఉంది. నిష్కారణమైన కోపాన్ని, ఆవేశాన్ని కలిగి ఉంటారు. చిన్నచిన్న విషయాలకు కూడా చికాకు పడటం, పరాకు పడటం సాధారణాంశంగా మారుతుంది. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది.

**రెండవ వారం :** ఆర్థిక లావాదేవీలు కొంత అనుకూలంగా సాగుతాయి. ఇంతకాలం పడ్డ శ్రమకు ఫలితం దక్కుతుంది. పరిశోధనలపై దృష్టిని సారిస్తారు. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.వృత్తి, వ్యాపారాలు పుంజుకుంటాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు వచ్చే సూచనలు. వ్యవహారాలు సానుకూలంగా జరుగుతున్న సమయంలో అతి జాగ్రత్త వల్లకానీ లేక మీలోని అహంభావ ధోరణి వల్ల స్వల్పమైన ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే పరోక్ష లాభంగా పరిణమిస్తుంది. సరికొత్త బంధుత్వాలు ఏర్పడే సూచనలు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. సంబంధ బాంధవ్యాలు మెరుగు పడతాయి. వృత్తి,వ్యాపారాలు విస్తరిస్తాయి. ఉద్యోగులకుసాధారణ ఫలితాలు గోచరిస్తున్నాయి. రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. అంతర్గత రాజకీయాలను సమర్ధవంతంగా ఎదుర్కొంటారు. వత్తిడిని అధిగమించగలుగుతారు. ఏ ఒక్క అంశాన్ని ఉపేక్షించరు. ఆర్థికపరమైన అంశాలు వివాదాస్పదమైన అంశాలు మీకు అనుకూలంగా పరిణమించే సూచనలు గోచరిస్తున్నాయి. ఖర్చులు అధికంగానే ఉంటాయి.

**నాలుగవ వారం :** ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనుకకుగా ఆలోచనలు సాగుతాయి. స్పష్టతలేని ప్రణాళికల వలన ఎటూ తేల్చుకోలేని స్థితి ఏర్పడుతుంది. మీ పరిధులలో లేని పనులను చేసి పెట్టమని సన్నిహిత వర్గం పోరు పెడతారు. సహోదర వర్గానికి మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. పెట్టుబడులు, మదుపులు వంటి అంశాలు సానుకూల బాటలోనే ఉంటాయి. నూతన అవకాశాలను చేజిక్కించుకోవడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. పదునైన వస్తువులకు దూరంగా ఉండండి. చిన్నపాటి గాయాలను గ్రహస్థితి సూచిస్తోంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# జూలై - 2014
# రాశిఫలాలు
## వృశ్చికం

**మొదటి వారం :** భూమి, స్థిరాస్తుల సంబంధితమైన రాబడి ఉగ్యోగపరముగా రావలసిన సౌకర్యాలు, ధన ప్రాప్తి ఇవి ఇబ్బందులకు గురిచేస్తాయి. సంకుచిత మనస్తత్వముగల వ్యక్తులకు దూరంగా ఉండండి. మౌనం శ్రీరామరక్ష అవుతుంది. ఓర్పు,నేర్పు కనబరచవలసిన కాలం. వారాంతంలో యుక్తితో సమస్యల వలయాల నుండి బయటపడతారు. పరపతి కలిగిన వారితో పరిచయాలు ఉపకరిస్తాయి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మీరు చేసే ప్రయత్నాలు పునాది రాళ్ల లాగా ఉపకరిస్తాయి. మీరు చెబితేగానీ, మీ మనోభావాలను కుటుంబ సభ్యులు అర్థం చేసుకోలేరు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** ఈ వారం మీకు రావలసిన బాకీలు కొంత ఆలస్యంగా అందుతాయి. మనోధైర్యంతో మీరు తీసుకునే నిర్ణయాలు నలుగురిలో స్లాఘించబడతాయి. నైపుణ్యతో ప్రతిభతో మెదడుకు పదునుపెట్టి వ్యాపారంలో రావలసిన నష్టముల నుండి తప్పుకోగలుగుతారు. ఇతరులకు మీరు ఇచ్చే సలహాలు వారికి ఎంతో ఉపకరిస్తాయి. ఇతరులు ఇచ్చే సలహాలు మీకు ఉపకరించవు. ఆరోగ్య సూత్రాలు పాటించవలసిన కాలం. ఉద్యోగస్తులు తమతోటివారితో అప్రమత్తతో మెలగాలి. పెదవిదాటడం వలన ఇబ్బందులను కొని తెచ్చుకోవడం అవుతుంది. జాగ్రత్త వహించండి. నిత్యం హనుమాన్ చాలీసా పఠించండి.

**మూడవ వారం :** ఈవారంలో ఏర్పడుతున్న సూర్యగ్రహణం విషయమై జాగ్రత్తలు వహించండి. శివాలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించండి. దుడుకుతనాన్ని, కోపాన్ని, ఆవేశాన్ని అదుపులో ఉంచుకోవడం మంచిది. పెట్టుబడులు, నూతన కార్యక్రమాలు క్రయవిక్రయాలను తాత్కాలికంగా వాయిదా వేయడం వలన లబ్ధిని పొందుతారు. దూరప్రాంతంలోని మీ వారి క్షేమ సమాచారం ఆనందం కలిగిస్తుంది. భవిష్యత్త గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. గృహావసర ఖర్చులు, పెరుగుతున్న నిత్యావసర ధరలు సంతానం యొక్క భవిష్యత్తు మిమ్మల్ని ఎంతగానో ఆలోచింప చేస్తాయి.

**నాలుగవ వారం :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూ లలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. గృహోపకరణాలకు, సౌందర్య సాధక సామాగ్రికి అధికంగా ఖర్చు చేస్తారు. మనస్సు మారు మూలలోని ఆశ నెరవేరేటట్లు తోస్తుంది. ఇతరులతో సంభాషించేటప్పుడు మెలకువలు పాటించండి. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది.

# ఆగస్టు - 2014
# రాశిఫలాలు
# <u>వృశ్చికం</u>

**మొదటి వారం :** క్రమశిక్షణను పాటిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను శక్తివంచన లేకుండా నిర్వహిస్తారు. విమర్శలను కూడా సామరస్యంగా స్వీకరిస్తారు. వ్యవహార శైలిలో స్వల్పమైన మార్పులను చేస్తారు. స్థిరాస్తి తాలూకు కొనుగోళ్ళు సానుకూల పడతాయి. నూతనమైన బ్యాంక్ అకౌంట్లను ప్రారంభించగలుగు తారు. ఇతరులకు సలహాలను ఇవ్వడం, ఇతరుల నుండి సలహాలు తీసుకోవడం రెండింటికీ దూరంగా ఉంటారు. స్టేషనరీవ్యాపారస్తులకు, ధాన్యం వ్యాపారస్తులకు, రాజకీయరంగంలోని వారికి అనుకూలమైన ఫలితాలు గోచరిస్తున్నాయి. నిత్యం మహాలక్ష్మీదేవిని ఆరావళి కుంకుమతో పూజించండి.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందు కుంటారు. భూములు, స్థలాలు కొనుగోలు యత్నాలు చేస్తారు. కోర్టు కేసుల నుండి బయటపడతారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. శత్రువులు సైతం, మిత్రులుగా మారతారు. మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని పనులు పూర్తి చేస్తారు. శక్తికంకణం ధరించడం అన్ని విధాలా శ్రేయస్కరం. వృత్తి ఉద్యోగాలలో మీ బుద్ధికుశలత బాగా లాభిస్తుంది. జీవితభాగస్వామితో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నాయి. జాగ్రత్త వహించండి.

**మూడవ వారం :** బంధుమిత్రుల నుండి మాట సహాయం అందుకుంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆహార నియమాలు పాటించండి. ప్రకృతి వైద్యం మేలు చేస్తుంది.చిన్ననాటి మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. కార్యాలయంలో స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. భూవివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. విందు,వినోదాలలో పాల్గొంటారు. వాహన సౌఖ్యం పొందుతారు. అష్టగణపతి పీఠాన్ని నిత్యం సిద్ధగంధంతో పూజించండి. మీకు రావలసిన చెల్లింపులు జాప్యానికి లోనవుతాయి. ఇతరుల విషయాలలో తలదూర్చవద్దు.

**నాలుగవ వారం :** మిమ్మల్ని మీరు సమర్ధించుకుంటారే తప్ప ఎదుటివారు చెప్పే కారణాలను విశ్లేషించు కోవడం, మీ తప్పులను ఒప్పుకోవడం చేయరు. రాజుకన్నా మొండివాడు బలవంతుడన్న సామెతను జ్ఞప్తికి తెచ్చేవిధంగా మీ నడవడిక ఉంటుంది.అనుకున్న ఒక పనిని ప్రారంభించడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తారు. వారాంతంలో అనుకూలమైన ఫలితాలను కూడా సాధిస్తారు. తెల్లజిల్లేడు వత్తులతో విఘ్నేశ్వరుని సన్నిధిలో దీపారాధన చేయడం చెప్పదగినది. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన మార్పులు చేర్పులు చోటు చేసుకోవు. విదేశీ విద్యా, ఉద్యోగ యత్నాలు ఫలించే సూచనలున్నాయి.

# సెప్టెంబరు - 2014

# రాశిఫలాలు

## వృశ్చికం

**మొదటి వారం :** ప్రజలతో సంబంధాలు మెరుగుపరచుకోవడానికి అవిరళ కృషి చేస్తారు. స్త్రీల వలన చిక్కు సమస్యలు ఏర్పడతాయి. ఆర్థిక చిక్కుల నుండి తప్పుకోవడానికిగాను ఆర్థిక వనరులను అన్వేషిస్తారు. ఫలితాలు మాత్రం వెనువెంటనే రావు. రాజకీయ పరిపతి పెరుగుతుంది. కీళ్ళ బాధలు ఇబ్బందిపెడతాయి. శతృవర్గంలోని అనైక్యతను గుర్తించి వారితో ముఖాముఖి పోరాడి లాభపడతారు. దైవానుగ్రహాన్ని ఎంతగానో నమ్ముకుంటారు. స్థిరాస్తుల కొనుగోలును వాయిదా వేయడం మంచిది. స్పెక్యులేషన్ నామమాత్ర లాభాలను ఇస్తుంది. ఎవ్వరినీ నమ్మకుండా మీపనిని మీరేస్వయంగా చేసుకోవడం చెప్పదగిన సూచన.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ముఖ్యకార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. సంఘములోని పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం తెలుసుకుంటారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం. తండ్రి నుండి ధనలాభం పొందుతారు. సోదరి, సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. నిత్యం సంకటహరగణపతి స్తోత్రం పఠించండి. నాగసింధూర ధరించండి.

**మూడవ వారం:**ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. దూర ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్యం, వాహనాల విషయంలో కాస్త మెలకువతో వ్యవహరించండి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. మాటపట్టింపుతో ఎంతో కాలంగా దూరమైన సన్నిహితులు చేరువవుతారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.నిత్యం ఆరావళికుంకుమతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పూజించండి. గతంలో చోటు చేసుకున్న తప్పిదాలే తిరిగి ఈ వారం కూడా పునరావృతమయ్యేందుకు అవకాశాలున్నాయి.

**నాలుగవవారం:** ఆదాయం బాగున్నప్పటికీ ఖర్చులు కూడా అధికంగానే ఉంటాయి. నూతన పెట్టుబడుల విషయంలో మెలకువతో వ్యవహరించండి. సంఘసేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. దూరప్రాంత ప్రయాణాలు లాభిస్తాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. వాహన సౌఖ్యం పొందుతారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది. ముఖ్యమైన వ్యవహారాలలో పెద్దల సలహాలు పాటించండి. బంధుమిత్రుల సమాగమనం ఆనందం కలిగిస్తుంది. ప్రయాణాలలో వస్తుభద్రతపట్ల జాగ్రత్తలు వహించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
## వృశ్చికం

**మొదటి వారం :** ఏపనిని చేపట్టినా ఆటంకాలు ఎదురవుతాయి. పని వత్తిడి అధికమవటం వలన క్షణం తీరికలేకుండా శ్రమిస్తారు. మానసిక ప్రశాంతత కొంత లోపిస్తుంది. ఆర్థికంగా కొంత మెరుగ్గానే ఉంటుంది. సంతానం విద్యాపరంగా అభివృద్ధిని సాధిస్తారు. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు పెరుగు తాయి. పై అధికారులతో మెలకువగా వ్యవహరించండి. ఆకస్మిక ప్రయాణాలు చికాకు కలిగిస్తాయి. అకాల భోజనం. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు. మానసిక ప్రశాంతతకు నిత్యం హనుమాన్ చాలీసా పఠించండి. కుటుంబ సభ్యుల అండదండలు లభిస్తాయి.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగ్గానే ఉంటుంది. బంధుమిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయసందర్శనం చేసుకుంటారు. కళారంగంలోని వారికి విదేశీ పర్యటనల సూచన. సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్టి సాగిస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో ఇష్టదైవం వద్ద దీపారాధన చేయండి. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తలు పాటించండి. ఉపకరించే పరిచయాలు ఏర్పడతాయి. మీకు ఆనందాన్ని కలిగిస్తుంది.

**మూడవ వారం :** ఒక్కసారిగా అనేక అవకాశాలు మీ ముందుకు వస్తాయి. సానుకూలంగా ఆలోచించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోండి. మధ్యవర్తిత్వాలు, పంచాయితీలు లాభించవు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే శ్రేయోదాయకం. వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. జీవిత భాగస్వామితో కొద్దిపాటి వివాదాలు తప్పక పోవచ్చు. సంఘంలో ఉన్నతమైన వారు మీకు అనుకూలంగా వ్యవహరించడం కొంత ఊరట కలిగించే అంశమవుతుంది. దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. మొండి తనం కన్నా సర్దుకుపోవటమే మేలని ఈ వారం గ్రహిస్తారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**నాలుగవ వారం :** వ్యక్తిగత సమస్యల నుండి బయటపడతారు. నూతన ప్రయత్నాలు లాభిస్తాయి. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఎదుటివారి విషయంలో జోక్యం వద్దు. ఉద్యోగంలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ధన,వస్తు లాభాలు పొందుతారు. సన్నిహితుల నుండి శుభవార్తలు అందు కుంటారు. మిత్రులతో కలిసి విందు,వినోదాలలో పాల్గొంటారు. రాజకీయ పారిశ్రామిక రంగాలలోని వారు ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుకుంటారు. ఈ రాశి విద్యార్థినీ విద్యార్థులు విద్యపైన మరింత శ్రద్ధను కనబరచ వలసి ఉంటుంది. నిత్యం సరస్వతి తిలకం ధరించండం చెప్పదగినది.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
## వృశ్చికం

**మొదటి వారం :** అన్ని విధాలుగా అనుకూలమైన కాలం. ఆర్థికంగా ఒడిదుడుకులు తొలగుతాయి. వాహనాలు, భూములు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. అవకాశాలు అప్రత్నంగా లాభిస్తాయి. నూతన విద్యా ఉద్యోగావకాశాలు పొందుతారు. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక ఋణాల నుండి ఉపశమనం లభిస్తుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు లభిస్తాయి. కోర్టు కేసుల నుండి బయటపడతారు. స్వయం కృతాపరాధాలు చోటు చేసుకుంటాయి.

**రెండవ వారం :** ఆర్థికపరమైన లావాదేవీలు నిరాశ పరచినా అవసరాలకు డబ్బు అందుతుంది. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండడండి. గృహ నిర్మాణాలు చేపడతారు. భాగస్వామ్య వ్యాపారాలు నిదానంగా లాభిస్తాయి. ఉద్యోగాలలో స్వల్పమైన మార్పులు ఉంటాయి. ఉన్నత విద్యా యత్నాలను ముమ్మరం చేస్తారు. రాజకీయ, కళారంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. నిత్యం శక్తికంకణం ధరించడం అన్ని విధాలా శ్రేయస్కరం. జీవితభాగస్వామి నుండి సలహాలు తీసుకుంటారు. క్రయవిక్రయాలను సాగిస్తారు. విహార యాత్రలను చేస్తారు. తనఖా వస్తువులను విడిపిస్తారు.

**మూడవ వారం :** అనుకున్న పనులలో స్వల్ప ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి. వాహనాలు, ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. లక్ష్మీతామర వత్తులతో నిత్యం ఇష్ట దైవం సన్నిధిలో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన. అరుదైన ఆహ్వానాలను అందుకుంటారు. సాంకేతిక విద్యలపై దృష్టిని సారిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కారమై దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. సోదరులను కలిసి సంతోషంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుండి ధన,వస్తు, లాభాలను పొందుతారు. మీపరపతిని ఉపయోగించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

**నాలుగవ వారం :** పనులలో తొందరపాటు వద్దు. ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి.. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు తొలగుతాయి.ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. భూములు, షేర్లు, క్రయవిక్రయాలలో మధ్యవర్తిత్వాలకు తావివ్వకండి. జీవితం ఒకే విధంగా సాగుతున్నట్లు భావిస్తారు. కొత్త దనాన్ని కోరుకుంటారు. మిమ్మల్ని పొగడ్తలతో ముంచెత్తి తమ పనులను చక్కబెట్టుకునే వారి పట్ల జాగ్రత్త వహించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# డిసెంబరు - 2014

# రాశిఫలాలు

## వృశ్చికం

**మొదటి వారం :** అనుకున్న పనులు కొంత జాప్యం మీద పూర్తి చేస్తారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్దిని పొందుతారు. సంఘంలో గౌరవం లభిస్తుంది. చిరకాలపు కోరిక నెరవేరుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. సన్నిహితుల సహాయంతో ముందుకు సాగుతారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు రాగలవు.రాజకీయ, కళారంగాల వారికి సన్మాన యోగం.భూముల క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు లాభిస్తాయి. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపారకేంద్రంలోనూ ధూపం వేయండి.

**రెండవ వారం :** స్త్రీలతో విభేదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు వహించండి. మీపై నిష్కారణమైన వైరాన్ని ప్రదర్శిస్తున్న వారికి తగు సమాధానాలు చెప్పగలుగుతారు. కీలకమని భావించిన వ్యవహారాలు సానుకూల పరచుకోవడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు వారాంతంలో అనుకూలిస్తాయి. క్రమశిక్షణకు, ఆరోగ్య రక్షణకు సంబంధించి కఠినమైన నిర్ణయాలను తీసుకోవలసి ఉంటుంది. కరెంటు పనిముట్లు ఎలక్ట్రానిక్ సామాగ్రి మరియు ఇతరులకు సంబంధించి మీ వద్ద ఉన్న వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు వహించండి. వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఇబ్బందులేవీ చోటు చేసుకోవు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** సుదీర్ఘమైన ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. సహచరులను, మిత్రులను సిబ్బందిని కార్యోన్ముఖులను చేయడానికి గాను అమితంగా శ్రమిస్తారు. పొదుపు పాటించడంలో వైఫల్యంచెందుతారు. పరిస్థితులు అవసరాలకు సంబంధించిన ఖర్చులు ఆవిధంగా ఉంటాయి. మీ ఊహలు, అంచనాలు పూర్తి స్థాయిలో కాకపోయినా కొంతవరకు సఫలమవుతాయి. వివాదాస్పదమైన అంశాలలో తలదూర్చక పోవడం మంచిది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ సాంకేతిక కారణాల వలన అప్పటికప్పుడు కృత్రిమంగా ఇబ్బందులేర్పడడం జరుగుతుంది. వాటిని అధిగమించడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

**నాలుగవ వారం :** ఈ వారంలో సొంత విషయముల ప్రభావం వృత్తి, ఉద్యోగాల మీద పడకుండా నేర్పుగా సర్దుబాటు చేసుకోవడం మంచిది. మీ మంచితనాన్ని అలుసుగా తీసుకునే అవకాశవాదుల వలన ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఓ సందర్భంలో సమయం వృధా అవుతోందని భావిస్తారు. కాలాన్ని సద్వినియోగ పరచుకునే యత్నాలు ముమ్మరం చేస్తారు. దూరప్రాంత ప్రయాణాలు ఎగ్రిమెంట్లు, స్పెక్యులేషన్ మేలు చేకూర్చవు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.